## క్లుప్తంగా

### బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా నూతన కమిటీని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో వారికి నియామక పత్రాలను అందజేశారు. కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా బానోత్‌శంకర్ నాయక్, బుడ్డా సురేష్, భూక్య గణేష్, దీరావత్ లాపుర్య నాయక్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రమేష్ నాయక్, కార్యదర్శులుగా బానోత్ బాలు నాయక్, రాజ్‌కుమార్ నాయక్, ధరావత్ వెంకటేష్ నాయక్, బానోత్ బిచ్చా నాయక్ , కోశాదికారిగా వాంక్‌డోత్ సాయికుమార్‌ను నియమించారు.

**పట్టణ కమిటీ..**

భువనగిరి : బీజేపీ పట్టణ కమిటీని మంగళవారం పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం సమక్షంలో ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎంగిని లక్ష్మణ్, ఊదరి సతీష్, ఎదుగని సంతోష్, యాట వెంకటేష్, బెల్లంకి రామకృష్ణారెడ్డి, గౌళికార్ కిషన్‌జీ, ప్రధాన కార్యదర్శులుగా రత్నపురం శ్రీశైలం, వల్లంశెట్టి నగేష్, కార్యదర్శులుగా ఉడుత అంజనేయులు, కలకొండ రాము, గౌటి రాజేష్, బి సంతోష్, మదన్‌మోహన్, కోశాధికా రిగా నామోజు రాజుచారి, పట్టణ యువమో ర్చా అధ్యక్షుడిగా కానుకుంట్ల రమేష్, దళిత మో ర్చా అధ్యక్షుడిగా దాసరి స్వామి, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మల్లికలను ఎన్నుకున్నారు.

### బీజేపీ పట్టణ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ పట్టణ కమిటీని మంగళవారం పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చిటుకుల అంబదాస్, ఇడమోని అంజయ్య, ఒంటెద్దు సత్యం, సైదుగాని స్వామి, ప్రధాన కార్యదర్శులుగా ఏలే శ్రీనివాస్, గొలనుకొండ ప్రభాకర్, సహాయ కార్యదర్శులుగా భారత లక్ష్మణ్, భారత బాల్‌రాజు, చేరాల లింగయ్య, మూటపురం రవి, వంగూరి సిద్దు, విడెం సాయికుమార్, కోశాధికారిగా సీత లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా నక్క సత్యనారాయణ, వనం దశరథ, కటకం జ్ఞానేశ్వర్, సీత మణికంఠ, చిట్టిమల్ల పాండు, తండ సతీష్ ఎన్నికయ్యారు. అలాగే కిసాన్‌మోర్చ అధ్యక్షునిగా గోదాసు లింగస్వామి, మహిళా మోర్చా అధ్యక్షుడిగా సుశీల, యువమోర్చా అధ్యక్షుడిగా బడుగు శ్రీకాంత్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంగపురం శ్రవన్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నర్సింహ ఎన్నికయ్యారు.

### బీజేపీ మండల అధ్యక్షుడిగా బానోతు శత్రునాయక్

తుర్కపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడిగా రాంపూర్‌తండాకు చెందిన బానోతు శత్రునాయక్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శత్రునాయక్ మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జక్కుల వెంకటేశ్, భాస్కర్, పెండెం నర్సింహులు, రమేశ్, సైదులు, శ్రీనివాస్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ దేవాలయాల కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామంలోని గ్రామ దేవాలయాల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మోతె సోమిరెడ్డి, అధ్యక్షుడు గండా బాలాజీ, ఉపాధ్యక్షుడిగా మోతె యాదిరెడ్డి, కార్యదర్శి సిద్ది విజయ్‌కుమార్, సలహాదారులుగా భాషబోయిన ఉప్పలయ్య, భాషబోయిన పాపయ్య, భాషబోయిన రాములు, బచ్చు రాధాకిషన్‌ను ఎన్నుకున్నారు.

### ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

బీబీనగర్: ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని తహసీల్దార్ శ్రీధన్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుని ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు.

### కుక్క దాడిలో ముగ్గురు చిన్నారులకు గాయాలు

భువనగిరి క్రైం: కుక్క దాడిలో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలైన ఘటన భువగిరి మండలంలోని అనాజిపురంలో మంగళవారం జరిగింది. వివరాలు.. అనాజిపురం గ్రామానికి చెందిన గుజ్జ వెంకటేశం కుమారుడు సాత్విక్, బాతిక అశోక్ కుమారుడు భరత్, కుమార్తె మహాలక్ష్మి ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్క వారిపై దాడి చేసింది. దీంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వారిని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా ఆగ్రహించిన స్థానికులు కుక్కను హతమార్చారు.

**వలిగొండలో విద్యార్థులకు..**

వలిగొండ: మండల కేంద్రం ఆవాస గ్రామమైన మల్లేపల్లిలో కుక్కలు దాడి చేయడంతో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన విద్యార్థులను చికిత్స నిమిత్తం స్థానికంగా ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

### పల్లె ప్రకృతి వనం పరిశీలన

గుండాల : మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని ఎంపీడీఓ ఎ.దేవిక మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేసవిని దృష్టిలో పెట్టుకుని మొక్కలు ఎండిపోకుండా నీరందించాలన్నారు. ప్రకృతి వనంలో గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి రమేష్ పలువురు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోడ్డు మరమ్మతులకు మోక్షమెప్పుడో !

- జూలూరు -పిలాయిపల్లి రోడ్డు మరమ్మతులకు రూ.1.80కోట్లు మంజూరు
- పనులకు శంకుస్థాపన చేసి ఏడాది
- నరకయాతన పడుతున్న ప్రయాణికులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు నుంచి పిలాయిపల్లి వరకు ఉన్న రోడ్డంతా గుంతలమయంగా మారింది. గత ప్రభుత్వం ఈ రోడ్డు మరమ్మతులకు రూ. కోటి 80 లక్షలు మంజూరు చేసింది. దీంతో అప్పటి ఎమ్మెల్యే పైళ్ల పైళ్ల శేఖర్‌రెడ్డి రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ఏడాది గడుస్తున్నా మరమ్మతు పనులు మాత్రం ముందుకుసాగడం లేదు. రోడ్డు పనులు పూర్తి చేయడంలో సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తుండడంతో ప్రయాణికులు గుంతలమయంగా మారిన రోడ్డులో ప్రయాణించలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.

**అడుగడుగున గుంతలు..**

జూలూరు నుంచి పిలాయిపల్లి వరకు గల 7 కిలోమీటర్ల దూరం ఉంటుంది. మండల కేంద్రానికి రావడానికి పిలాయిపల్లి, పెద్దగూడెం గ్రామాల వారికి ఇదే ప్రధాన రహదారి. ఈ మార్గంలో వ్యాపా



అలీనగర్ వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు

రులు, విద్యార్థులు మండల కేంద్రానికి రావడానికి, ఇటు ఘట్‌కేసర్‌కు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం. అయితే అలీనగర్, పెద్దగూడెం, పిలాయిపల్లి శివారులో రోడ్డంతా గుంతలమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళలో గుంతలు కన్పించక ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు పనులను మరమ్మతులు చేపట్టాలని గతంలో ఆయా గ్రామాల ప్రజలు రోడ్డుపై బైఠాయించి ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. దీంతో అసెంబ్లీ



రోడ్డు విస్తరణలో భాగంగా తవ్వి వదిలేసిన అలీనగర్ చెరువు కట్ట రోడ్డు

ఎన్నికల ముందు జూలూరు నుంచి అలీనగర్, అలాగే అలీనగర్ చెరువు కట్ట వరకు రోడ్డు విస్తరించేందుకు రోడ్డంతా తవ్వారు. ఎన్నికల కోడ్ రావడంతో పనులను అర్థాంతరంగా వదిలేశారు. అప్పటి నుంచి రోడ్డును పట్టించుకునే వారు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

**రోడ్డు మరమ్మతులు చేపట్టాలి**



పిలాయిపల్లి నుంచి పెద్దగూడెం వరకు, అలాగే పెద్దగూడెం నుంచి జూలూరు వరకు రోడ్డంతా గుంతలయమంగా మారింది. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గతంలో ధర్నాలు చేశాం. ఎన్నికల ముందు రోడ్డు తవ్వి వదిలేశారు. దీంతో అలీనగర్ చెరువు కట్ట వద్ద రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– మన్నె రాజశేఖర్‌రెడ్డి, పెద్దగూడెం

**కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చాం**



రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ఏడాదైంది. కాంట్రాక్టర్ బిల్లులు రావడంలేదని పనులు చేపట్టడంలో జాప్యం చేశారు. ఇటీవల సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చాం. త్వరలో మరమ్మతు పనులు పూరి చేసేందుకు కృషి చేస్తాం.

– లింగయ్య, ఆర్‌అండ్‌బీ ఏఈ, భూదాన్‌పోచంపల్లి

## కనులపండువగా శ్రీవారి చక్రస్నానం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం హోమం, పూర్ణాహుతి, బలిహరణం, మహానివేదన, తీర్థప్రసాద వితరణ, పుష్పయాగం, ధ్వజావరోహణం, పండిత సన్మానం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారి స్వామివారి చక్రస్నానం కార్యక్రమాన్ని కనులపండువగా జరిపించారు. వేడుకలో ప్రముఖ సినీనటి హేమ, డీఎస్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సినీనటి హేమ మాట్లాడుతూ వైభవంగా శ్రీవారి ఉత్సవాలను నిర్వహిస్తున్న జెడ్పీటీసీ, ఆలయ నిర్మాణ కర్తలు కోట పుష్పలత, మల్లారెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవక



స్వామివారి చక్రస్నానం కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి హేమ, భక్తులు

మిటీ అధ్యక్షుడు పాక నర్సింహాయాదవ్, కోట అభిలాష్‌రెడ్డి, శ్రీజరెడ్డి, రంగ మధుగుప్త, కోట సత్తిరెడ్డి, గట్టు పాండురంగారెడ్డి, మంటిపల్లి ఐలయ్య, నూకల లింగస్వామి, చంద్రశేఖర్, రాజారమేశ్, అర్చకుడు వంశీకృష్ణమా చార్యులు పాల్గొన్నారు.

### ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో నిర్మించిన సంకల్పసిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కూర భద్రినాథ్, కుంబాల ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, వట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాసరావులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎంపీటీసీ బొడ్డుల మౌనిక నాగేష్, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, పద్మశాలీ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో మల్లారెడ్డి, నారాయణ హాస్పిటల్స్ సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరూప మల్లేష్ గౌడ్, శిరీష, రఘువీర్ రావు, ఫరీదా, జ్యోతి, ప్రవళిక, భాస్కర్ పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడిగా గణేష్

భువనగిరి : తెలంగాణ ఉద్యకారుల ఫోరం భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా సురుపంగ గణేష్‌ను నియమిస్తూ అధ్యక్షుడు జోగు అంజయ్య మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యల కోసం పోరాటం చేస్తామన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

బీబీనగర్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ సుధాకర్ గౌడ్ అన్నారు. బీబీనగర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. మండల కేంద్రంలో ఐకేపీ కేంద్రం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, లిప్రసీ కాలనీలోని ప్లాట్లను కబ్జా చేసి స్థానికేతరులు ఇళ్లు కడుతున్నారని మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ గోళి నరేందర్ కోరారు. చిన్న రావులపల్లిలోని ఇందిరమ్మ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలని, భట్టుగూడెం గ్రామంలోని సర్వే నంబర్191లో అక్రమణకు గురైన భూమిని సర్వే చేసి గుర్తించాలని పలువురు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వెంకిర్యాల, పడమటిసోమారం గ్రామాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాటి సరి చేయాలని పంచాయతీ కార్యదర్శులు విద్యుత్ ఏఈని కోరారు. అన్నంపట్ల, బీబీనగర్, గిరిజన



మాట్లాడుతున్న ఎంపీపీ సుధాకర్ గౌడ్

తండాల్లో పైపులైన్ల ఏర్పాటు అసంపూర్తిగా ఉండడంతో మంచినీటి సమస్య ఏర్పడుతుందని పంచాయతీ కార్యదర్శులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌డబ్ల్యూస్ ఇన్‌చార్జ్ ఏఈ పైపులైన్ల మరమ్మతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఎంపీపీ ఆసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు తహసీల్దార్ శ్రీధర్ తెలిపారు. గ్రామాల్లో రాజకీయ ప్రచారాల పోస్టర్లను, ఫ్లెక్సీలను తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



తాళిబొట్టు చూపిస్తున్న పురోహితుడు



కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ కమిటీ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పాశం సంజయ్‌బాబు, కౌన్సిలర్లు, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### వంట పాత్రలు అందజేత

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కరీంనగర్‌కు చెందిన కసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి దంపతులు మంగళవారం వంట సామగ్రి (పాత్రల)ను దేవస్థానం అధికారులకు అందజేశారు. శ్రీస్వామి వారికి ప్రత్యేకంగా రామానుజ కూటములో తయారు చేసే ప్రసాదం కోసం ఈ వంట సామగ్రి అందజేయాలని దాత ఆలయాధికారులను కోరారు. సుమారు రూ.2లక్షల విలువ చేసే వంట సామాగ్రిని అందజేసినట్లు దాతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త



వంటపాత్రలను ఆలయాధికారులకు అందజేస్తున్న దాత కసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

బి.నర్సింహమూర్తి, డీఈఓ భాస్కర్‌శర్మ, ఏఈఓ రఘు, రాకేష్‌చార్యులు, వాసు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు పరామర్శ

మోత్కూరు : మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండలంలోని దాచారంలో కామిల వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కూరెళ్ల లక్ష్మి కుటుంబాన్ని, మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలో నీవూరి మహిపాల్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కారుపోతుల వెంకట్‌గౌడ్, మందుల సురేష్, భిక్షం, కౌన్సిలర్లు కుమారస్వామి, రజిత, మెంట భిక్షం, మెంట నగేష్, జినుకల దానయ్య తదితరులు ఉన్నారు.

**జాల గ్రామంలో..**

రాజాపేట : మండలంలోని జాల గ్రామానికి చెందిన బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి తల్లి ఏశమ్మ మంగళవారం మృతి చెందింది. కాగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, పడాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు మాధురి, నాయకులు చిరిగె శ్రీను, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు బాల్‌రెడ్డిని కలిసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఏశమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు

మోటకొండూర్: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతుల తిర్మల్‌రెడ్డి, ఏదుల్ల మల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, భాషిరెడ్డి, బంగారెడ్డి, పురుషోత్తంరెడ్డి, బుచ్చిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోచంపల్లికి సబర్బన్ బస్సులు నడపాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లికి సబర్బన్ బస్సులను నడపాలని కోరుతూ మంగళవారం యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీత సుధాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి పోచంపల్లి వరకు, ఇటు పోచంపల్లి, భువనగిరి రూట్‌లలో ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు రుద్ర చందు, పెంట నవీన్, చేరాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాడాలి

భువనగిరిటౌన్ : మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని పురస్కరించుకుని సీపీఎం జిల్లా కార్యాలయంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు వనం రాజు, లావుడియా రాజు, ఎండీ సలీం, వడ్డబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

**మహిళా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి**

వీరనారి మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంబిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతిని పట్టణంలోని బహార్‌పేటలో మంగళవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు దండుస్వరూపం, ఐద్వా పట్టణ నాయకురాలు ఉదయగిరి సుజాత, భావన, బి. రమ్య, కె. అనిత, కె. లక్ష్మి, బి. జయశ్రీ, బి. లక్ష్మి, సాలమ్మ, రామలక్ష్మి, చున్నూ, నాగరాణి, నవ్య పాల్గొన్నారు.



భువనగిరిటౌన్: మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

**మల్లు స్వరాజ్యం ఆశయసాధనకు కృషిచేయాలి**

మోత్కూరు : మల్లు స్వరాజ్యం ఆశయసాధనకు కృషిచేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య కాలనీలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం ద్వితియ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, సీపీఎం అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, లక్ష్మి, అలివేలు పాల్గొన్నారు.

**నేటి యువతరానికి మల్లు స్వరాజ్యం ఆదర్శం**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం నేటి యువతరానికి ఆదర్శమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వెంకటాచారి



మోత్కూరు : మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘం జిల్లా కోశాధికారి బుగ్గయ్య, సత్తయ్య, సోమేశ్వర్, ఉప్పలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని రంగా రెడ్డి స్మారక భవనంలో మల్లు స్వరాజ్యం ద్వితియ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరుగు కృష్టారెడ్డి, ఎండి.పాష, బండారు నర్సింహ్మా, కొండె శ్రీశైలం, నంధీశ్వర్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల దాసు, బాతరాజు దశరథ, శేఖర్, సాలయ్య, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి క్రైమ్ : దొంగతనాలపై అప్రమత్తత అవసరమని జాగృతి పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ బండ్ల కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని అనాజీపురం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలు, దొంగతనాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1930కి కాల్ చేయాలని సూచించారు. పశువులు, గొర్లు, మేకలు, కరెంటు మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఎప్పటికప్పుడు గస్తీగా వెళ్లి గమనించుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళా బృందం సభ్యులు

ఫీల్డ్ అసిస్టెంట్ బొల్లెపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

### భూ సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్ నారాయణపురం: రాచకొండలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యాయాదవ్, మండల అధ్యక్షుడు సుదర్శన్, నర్సింహ, యాదయ్య, శ్రీను, భాషా పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని దుప్పెల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బీసు వెంకటయ్య, హన్మంతు గౌడ్, మల్లేశం గౌడ్, నర్సయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

### నాగరిగారి ప్రీతమ్‌కు సన్మానం

మోత్కూరు : రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన మోత్కూరు పట్టణానికి చెందిన నాగరిగారి ప్రీతమ్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మోత్కూరు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, గడ్డం నర్సింహ, కూరెళ్ల ఉప్పలయ్య, గనగాని నరసింహ, బుంగపట్ల యాకయ్య, చిర్రబోయిన కొమురయ్య, బాలెంల మధు, అవిశెట్టి కిరణ్, ఎండీ.అయాజ్, కనకయ్య పాల్గొన్నారు.

**ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరావాలి**

భువనగిరి రూరల్ : ఈ నెల 21న నిర్వహించనున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ ప్రమాణస్వీకారోత్సవానికి దళిత ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పీసీసీ ఎస్సీ విభాగం కన్వీనర్ పులిగిల్ల బాలయ్య అన్నారు. మంగళవారం మండల ఎస్సీ సెల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్ర శ్రీరాములు, స్వామి, మైలారం వెంకటేశ్, బొల్లెపల్లి అశోక్, భుక్యా సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

### పశువైద్య సేవలను వినియోగించుకోవాలి

బొమ్మలరామారం : పశువైద్య సేవలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి సదానందం అన్నారు. మంగళవారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో గాలికుంటు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి సునీత, జేవివో జమాల్, సిబ్బంది మైత్రి, శేఖర్ పాల్గొన్నారు.

### ఓటు హక్కుపై అవగాహన

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామంలో మంగళవారం ఉపాధిహామీ కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గడ్డం బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి జువేర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### రాయల్ గార్డెన్ వెంచర్ నిర్వాహకులకు నోటీసులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ధర్మారం రెవెన్యూ శివారులో గల రాయల్ గార్డెన్ వెంచర్ నిర్వాహకులకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్‌కుమార్ నోటీసులు అందజేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్‌లో నిర్మాణాలు చేపట్టడంతో ఎంపీఓ పద్మావతి ఆదేశాల మేరకు గార్డెన్ నిర్వహకులకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. మూడు రోజుల్లో వెంచర్‌కు చెందిన పూర్తి డ్యాక్స్‌మెంట్‌లను అందజేయాలని సూచించినట్లు తెలిపారు.

### తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి : పట్టణ కేంద్రంలో తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బెల్ట్ గ్రేడ్‌ను నిర్వహించారు. స్థానిక దేదీప్య హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు బెల్ట్ గ్రేడ్‌లో ప్రతిభ కనబర్చారు. అసోసియేషన్ కోచ్ శ్రీకాంత్ సర్టిఫికేట్స్‌ను అందజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాటెండెంట్ శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావులు అభినందించారు.

### ఎండిపోయిన పంటల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డిపల్లి, ఉప్పలపహడ్, రహీంఖాన్‌పేటలో ఎండిపోయిన పంట పొలాలను ఏడీఏ బి. వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఏఈఓలు మనీష, సౌమ్య ఉన్నారు.

### గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

వలిగొండ : గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ నివేధికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనర్సింహ, ఎంపీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ కేధారీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న రాజీవ్ ట్రస్ట్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ : మండలంలోని కొయ్యలగూడెం గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జెల్ల భావనాఋషి ఇటీవల మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబానికి మార్కెట్ మాజీ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ.ఖయ్యూం మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలకు ట్రస్టు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, ట్రస్ట్ కార్యనిర్వహణ కార్యదర్శి నల్ల నర్సింహ, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేశం, మాజీ సర్పంచ్ గుర్రం మోహన్‌రెడ్డి, కొలను మధుసూదన్‌రెడ్డి, సుర్కంటి మోహన్‌రెడ్డి, పాలాది భిక్షపతి, పొట్టబత్తిని వాసుదేవ్, సర్వయ్య, శంకరయ్య, కిరణ్, స్వామి, నర్సింహ పాల్గొన్నారు.